# కెంపు (మాణిక్యం)

- జ్యోతిష్యరత్న డా॥వేణుగోపాల్ రావు వీరమనేని

కెంపు దాని చరిత్ర :

వరాహమిహిరుడు వివరణప్రకారం కెంపులు గంధకము, కురువిందము, స్పటికములు నుంచి ఉద్భవించినట్లు చెప్పినాడు.

జాతక పారిజాతము ప్రకారం గులాబి నలుపు గలిగిన ఎరుపురంగు, సూర్యోదయపు ఆకాశపు ఎరుపురంగులో ఉండు కెంపు శ్రేష్టమైనది. కెంపు సాధారణంగా షడ్భుజాకారం కలిగిన స్పటికములుగా ఉండును. కెంపును పాలలో నానబెట్టిన రంగును విడిచినట్లుగా కనిపించును. కెంపు రవికి ప్రీతికరమైనది.

లక్షణాలు :

మానవజాతిలో మాదిరిగా కెంపులు కూడ నాలుగు జాతులుగా విభజించారు.

బ్రాహ్మణజాతి : గులాబిరంగులో ఉంటుంది.

క్షత్రియ : కమలపు ఎరువు.

వైశ్య జాతి : పావురపు రక్తపు ఎరుపు.

శూద్రజాతి : నీలిపొడగల ఎరువు (ఇది మంచిది గాదు)

కెంపులు ప్రకాశించే విధానం, రంగును బట్టి ఆరు రకాలుగా విభజించారు.

1. పద్మరాగము : ఉదయించే సూర్యుని వర్ణం.
2. సౌగందికము : దానిమ్మ పువ్వు రంగు కలది.
3. కురు విందము : కోకిల నేత్రపు రంగు కలది.
4. మాంస గంది : కుందేటి మాంసపు రంగు కలది.
5. నీల గంధి : నలుపు - ఎరుపుల మిశ్రమపు రంగు.
6. కోమలం : లేత ఎరువీవు రంగు కలది.

పై అన్నింటిలోను పద్మరాగం ఉత్తమమైనది. స్వచ్ఛమైన కెంపుకు ఉండవలసిన కొన్ని లక్షణాలు - చీకటిలో కూడ కెంపు సూర్యకాంతిని వెదజల్లును. కెంపును రాతిపై రుద్దిన గుర్తులు పడవు, బరువు కోల్పోదు. మధ్యలో తెలుపు చారలు ఉండకూడదు. పెలుసుగా ఉండకూడదు. పొగరంగుతో గూడి గాని, నలుపు తెలుపు మచ్చలతో కూడిగాని, నీలి వర్ణపు ఛాయలు గాని స్వచ్ఛమైన కెంపుకు ఉండకూడదు.సానబెట్టిన కొలది ప్రకాశవంతముగ మెరుపు పెరగాలి గాని మెరుపు తగ్గినచో నకిలీ కెంపు. స్వచ్ఛమైన కెంపు చాల గట్టిది.

ధరించవలసినవారు : జాతకరీత్యా, జన్మసమయం ప్రకారం కెంపును ధరించువారి గురించి వివరంగా తెలుసుకుందాం.

నక్షత్రం ప్రకారం అయితే కృత్తిక, ఉత్తర, ఉత్తరాషాఢ నక్షత్రాలలో జన్మించినవారు.వీటి అధిపతి రవి కావున రవికి సంబంధించిన కెంపును ధరించవలెను. జ్యోతిష్యం, సంఖ్యాశాస్త్రంను రెంటిని కలిపి విశ్లేషినిచినట్లయితే కృత్తికానక్షత్రంలో జన్మించి 2,4,5,7 సంఖ్యలు కలిగినవారు కెంపును ధరించవలెను. కాని 1,3,6,9 సంఖ్యలు కలవారు కృత్తిక నక్షత్రపు రాశి అయిన వృషభరాశికి సంబంధించిన పగడం ను ధరించవలెను. 8 సంఖ్య కలిగి కృత్తికలో జన్మించినవారు రెండింటిని వాడవద్దు. ఉత్తరా నక్షత్రంలో జన్మించినవారు కెంపును ధరించవచ్చు, కాని 6 మరియు 8 సంఖ్యలు కలవారు ధరించవద్దు.

ఉత్తరాషాఢ నక్షత్రంలో జన్మించినవారు కెంపును ధరించవచ్చు. సంఖ్యాశాస్త్రం ప్రకారం 1,3,4,9 సంఖ్యలు కలిగి ఈ నక్షత్రంలో జన్మించినట్లయితే కెంపునుగాని 2,5,6,7,9 సంఖ్యలు గలవారు మాత్రం నీలంను ధరించాలి.

రాశిప్రకారం అయినట్లయితే సింహరాశికి అధిపతి రవి. దీని ప్రకారం నామాది నక్షత్రం లేదా జన్మనక్షత్రం రీత్యా సింహరాశి అయినట్లయితే కెంపు ధరించవలెను. (మఖ, పూర్వ ఫల్గుణ, ఉత్తరాఫల్గుణమొదటిపాదం).

లగ్నం ప్రకారం సింహలగ్నంలో జన్మించిన వారు జీవితాంతం కెంపును ధరించినను మంచిదే సుమా!

వృశ్చికలగ్నం అయినట్లయితే రవి దశమాదిపతి. వృశ్చికంలో జన్మించి దశమస్థానంలో రవి ఉన్నట్లయితే చాల యోగం. దీనికి తోడు కెంపును ధరించినట్లయితే మహారాజయోగం కలుగుతుంది.

సంఖ్యాశాస్త్రం ప్రకారం 1,10,19 మరియు 28 తేదిలలో జన్మించినవారునూ, ఆదివారం జన్మించినవారునూ మరియు జులై 2 నుండి ఆగష్టు 21 మధ్యలో జన్మించిన వారునూ కెంపును ధరించవలెను.

మనిషి జీవితంలో అనుభవంలోకి వచ్చు మహాదశలలోని రవి మహాదశ కాలంలో తప్పని సరిగా కెంపుధారణచాలమంచిది, మీకు మీ పరిస్థితులు అనుకూలంగాను, కళాకంతులు పెరుగుట జరుగును. దీర్ఘవ్యాధులనుండి విముక్తి పొందడం, మానసిక ప్రశాంతత కలగడం జరుగుతుంది. కెంపు మన వేలికి ధరించి ఉన్నప్పడు అది రంగు కోల్పతున్నట్లుగా భావం కలుగునప్పడు అది ధరించిన వారికి ఏవో ఆపదలు వస్తున్నట్లు అర్థం. ఆపదనుండి బయటపడగానే పూర్వరు రంగును పొందుతుంది.

కెంపును ధరించే విధానము చెప్పేముందు అది ధరించకూడదని వారి గురించి తెలుసుకోండి.
8,17,26,6,15,24 తేదీలలో జన్మించిన వారు కెంపును ధరించరాదు. కెంపును వజ్రంతో గాని, నీలం, గోమేధికము, వైడూర్యంతోగాని కలిపి ధరించవచ్చు.

కెంపును కొనేముందు స్వచ్ఛమైనది మాత్రమే 2 లేక 2 1/2 క్యారెట్ బరువు కలది మాత్రమే కొనాలి. రెండవ వేలికి (రవి వేలికి) సరిపడబంగారంతో ఉంగరం చేయించి ఆదివారం ఉదయం రవి హోరలో ఉంగరంపై వర్తులా కారంలో చేసి గుంటలో కెంపును పొదగవలెను. పొదిగేటప్పడు కెంపు ధరించువారి శరీరానికి తాకునట్లు ఏర్పాటు చెయ్యాలి. ఉంగరంపై వర్తులా కారంలో చేసి గుంటలో కెంపును పొదగవలెను. పొదిగేటప్పడు కెంపు ధరించువారి శరీరానికి తాకునట్లు ఏర్పాటు చెయ్యాలి. ఉంగరంను ఆదివారం ఉదయం 5గం. నుండి 6 గం.ల లేక మధ్యాహ్నం 12గం. నుండి 1గం మధ్యలో వర్జ్యం, దుర్ముహూర్తం లేకుండా, ధరించువారి దినఫలం చూసుకొని ధరించవలెను.

ఆదివారం రోజు ఉదయాన్నే (5 గం.లకు ముందే లేదా 12గం. ముందు) తలంటు స్నానం చేయాలి. స్నానపు నీటిలో రవికి ఇష్టం అయిన కుంకుమ, రక్తచందనం (రాగిపాత్రలో ఉన్న నీటిలో) కలిపి స్నానం చేయాలి. ఎరువు వస్త్రం ధరించినట్లయితే మంచిది.

పూజా విధానము:

పూజా సమయం: ఆదివారం ఉదయం 5.00-6.00 లేదా మధ్యాహ్నం 12.00 - 1.00 గం. పూజా సామాగ్రి : ఎరువు పట్టు వస్త్రం, 2) గోధుమలు, 3) అగరుబత్తులు,4) దీపం,5) 21 పసుపు వర్ణపు పుష్పాలు మరియు 6) గోధుమరవ్వతో చేసిన ఉప్మా(ప్రసాదం)

పూజా విధానము : ఇష్టదైవం ముందు ఎర్రని పట్టు వస్త్రాన్ని పరిచి, దానిపై గోధుమలు పోయవలెను. అంతకు ముందుగా ఉంగరాన్ని కడిగి కుంకుమ, గంధము పెట్టి వస్త్రం పై గల గోధమలలో ఉంచవలెను.

దీపం వెలిగించాలి. (ఆ దీపానికి ఐదు వత్తులు వేసి 5 వైపులా వెలిగించాలి), అగరువత్తులు వెలిగించి, పుష్పాలతో రవిమంత్రాన్ని జపిస్తూ ఉంగరాన్ని పూజించాలి. రవి మంత్రం 108సార్లు జపించాలి. ఉప్మా ప్రసాదంగా పంచి ఉంగరాన్ని ధరించవలెను. తదుపరి బెల్లాన్ని దానం చేయాలి. పూజవద్ద గల పూలను 5గురు కుటుంబసభ్యులకు దానం ఇవ్వాలి.

రవి మంత్రం : "అశ్వధ్వజాయే విద్మహే పాష హస్తాయా దీమా హీ తానో సూర్య ప్రచోదయాత్"

చేయగూడని పనులు: ఉంగరం పవిత్రంగా ఉండాలంటే, మైల, జూదం, మద్యము, శవము తాకుట, బహిష్టు దోషములు పనికిరావు, పార పాటు జరిగితే పౌర్ణమిరోజు మేకపాలు/పసుపు నీటితో శుభ్రంచేసి తిరిగి ధరించవలెను.